## 84. సూరహ్ అల్-ఇన్షిఖాఖ్

سُورَةُ الانشِقَاقِ

అల్-ఇన్షిఖాఖ్: The Splitting asunder, బ్రద్దలవటం, ప్రేలిపోవటం, పగిలిపోవటం, ఖండన. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది సూరహ్ అల్-ఇన్ఫి'తార్ (82) తరువాత అవతరింపజేయబడింది. ఇది చివరి మక్కా సూరాహ్‌లలో ఒకటి. ఇందులో **25** ఆయతులు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

**1**. * ఆకాశం బ్రద్దలయిపోయినప్పుడు![1]

إِذَا السَّمَاءُ انشَقَّتْ ۝١

**2**. మరియు అది తన ప్రభువు ఆదేశపాలన చేసింది మరియు అదే దాని విధ్యుక్త ధర్మం.[2]

وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ۝٢

**3**. మరియు భూమి విస్తరింపజేయబడి (చదునుగా చేయబడి) నప్పుడు;

وَإِذَا الْأَرْضُ مُدَّتْ ۝٣

**4**. మరియు అది తన లోపల ఉన్నదంతా బయటికి విసరివేసి, ఖాళీ అయినప్పుడు;

وَأَلْقَتْ مَا فِيهَا وَتَخَلَّتْ ۝٤

**5**. అది తన ప్రభువు ఆదేశపాలన చేసింది మరియు అదే దాని విధ్యుక్త ధర్మం.

وَأَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ۝٥

**6**. ఓ మానవుడా! నిశ్చయంగా, నీవు నీ ప్రభువు వైపునకు, నీ (మంచి-చెడు) కర్మలను తీసుకొని మరలుతున్నావు, ఒక నిశ్చిత మరలుపు. అప్పుడు నీవు నీ (కర్మల ఫలితాన్ని) పొందుతావు.

يَا أَيُّهَا الْإِنسَانُ إِنَّكَ كَادِحٌ إِلَىٰ رَبِّكَ كَدْحًا فَمُلَاقِيهِ ۝٦

**7**. అప్పుడు తన కర్మపత్రం కుడి చేతిలో ఇవ్వబడిన వాడి నుండి;[3]

فَأَمَّا مَنْ أُوتِيَ كِتَابَهُ بِيَمِينِهِ ۝٧

**8**. అతని లెక్క అతి తేలికగా తీసుకోబడ గలదు.

فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَسِيرًا ۝٨

---

**1**. అంటే పునరుత్థాన దినము.

**2**. చూడండి, 20: 105-107.

**3**. చూడండి, 69:19.

وَّيَنْقَلِبُ إِلَىٰٓ أَهْلِهِۦ مَسْرُورًا ۝٩

**9**. మరియు అతడు సంతోషంగా తనవారి దగ్గరకు మరలిపోతాడు!

وَأَمَّا مَنْ أُوتِىَ كِتَٰبَهُۥ وَرَآءَ ظَهْرِهِۦ ۝١٠

**10**. ఇక తన కర్మపత్రం వీపు వెనుక నుండి ఇవ్వబడిన వాడు;[1]

فَسَوْفَ يَدْعُوا۟ ثُبُورًا ۝١١

**11**. అప్పుడు తన నాశనాన్నే కోరు కుంటాడు;

وَيَصْلَىٰ سَعِيرًا ۝١٢

**12**. మరియు అతడు మండుతున్న నరకాగ్నిలో పడిపోతాడు.

إِنَّهُۥ كَانَ فِىٓ أَهْلِهِۦ مَسْرُورًا ۝١٣

**13**. వాస్తవానికి, అతడు (ప్రపంచంలో) తనవారి మధ్య సుఖసంతోషాలలో మునిగి ఉండేవాడు.[2]

إِنَّهُۥ ظَنَّ أَن لَّن يَحُورَ ۝١٤

**14**. వాస్తవానికి, అతడు (మా వైపుకు) మరలిరాడని భావించేవాడు.

بَلَىٰٓ ۚ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرًا ۝١٥

**15**. అలాకాదు! వాస్తవానికి, అతని ప్రభువు అతనిని గమనిస్తూ ఉండేవాడు.

فَلَآ أُقْسِمُ بِٱلشَّفَقِ ۝١٦

**16**. కనుక, నేను సంధ్య కాలపు ఎరుపు సాక్షిగా చెబుతున్నాను![3]

وَٱلَّيْلِ وَمَا وَسَقَ ۝١٧

**17**. రాత్రి సాక్షిగా, అది ప్రోగుచేసే వాటి సాక్షిగా!

وَٱلْقَمَرِ إِذَا ٱتَّسَقَ ۝١٨

**18**. పూర్ణ చంద్రుని సాక్షిగా![4]

لَتَرْكَبُنَّ طَبَقًا عَن طَبَقٍ ۝١٩

**19**. మీరందరూ తప్పనిసరిగా ఒక స్థితి నుండి మరొక స్థితికి క్రమక్రమంగా మారుతూ పోవలసి ఉంటుంది.[5]

---

1. చూడండి, 69:25-26.
2. చూడండి, 75:33.
3. అష్-షఫఖు: సూర్యాస్తమయం తరువాత ఆకాశంలో కనబడే ఎరుపు, సంధ్యారుణిమ. అది 'ఇషా సమయం మొదలయ్యే వరకు ఉంటుంది.
4. అత్తసఖ: అంటే పౌర్ణిమనాటి చంద్రుడు.
5. 'తబఖున్: కఠినత. ఇక్కడ కఠినాలు అంటే ఒక స్థితి నుండి మరొక స్థితికి మారటం.

فَمَا لَهُمْ لَا يُؤْمِنُونَ ﴿٢٠﴾

**20**. అయితే వీరికేమయింది? వీరు ఎందుకు విశ్వసించరు?

وَإِذَا قُرِئَ عَلَيْهِمُ الْقُرْآنُ لَا يَسْجُدُونَ ۩ ﴿٢١﴾

**21**. మరియు ఖుర్ఆన్ వీరి ముందు పఠింపబడినప్పుడు వీరెందుకు సాష్టాంగం (సజ్దా) చేయరు?[1] ۩

بَلِ الَّذِينَ كَفَرُوا يُكَذِّبُونَ ﴿٢٢﴾

**22**. అలా కాదు! ఈ సత్యతిరస్కారులు దీనిని అసత్యమంటున్నారు.

وَاللَّهُ أَعْلَمُ بِمَا يُوعُونَ ﴿٢٣﴾

**23**. మరియు వారు కూడబెట్టేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

فَبَشِّرْهُم بِعَذَابٍ أَلِيمٍ ﴿٢٤﴾

**24**. కాబట్టి వారికి (పరలోకంలో) లభించే వ్యధా భరితమైన శిక్ష యొక్క వార్తనివ్వు!

إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ﴿٢٥﴾

**25**. కాని విశ్వసించి సత్కార్యాలు చేసే వారికి తప్ప! వారికి ఎన్నటికీ అంతం గాని ప్రతిఫలం ఉంటుంది.

## 85. సూరహ్ అల్-బురూజ్

سُورَةُ الْبُرُوجِ

అల్-బురూజ్: బురుజులు, The Big Stars, The Great Constillations, తారాగణం, నక్షత్రరాశులు, నక్షత్ర సముదాయం. ఇది సూరహ్ అష్-షమ్స్ (91) తరువాత అవతరింపజేయబడిన మక్కా సూరహ్. దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో **22** ఆయతులు ఉన్నాయి. దైవప్రవక్త ('స'అస) 'జుహ్ర్ మరియు 'అస్ర్ నమాజులలో సూరహ్ అల్-బురూజ్ (85) మరియు సూరహ్ అత్-'తారిఖ్ (86) చదివేవారు. (తిర్మిజీ'). 4-7వ ఆయత్‌లలో, ప్రాచీన కాలంలో స'ఊదీ 'అరేబియాలో ఉన్న నజ్రాన్ యొక్క సత్యతిరస్కారులు విశ్వాసులను అగ్నికందకంలో త్రోసిచంపిన దారుణసంఘటన పేర్కొనబడింది. ఈ విధమైన దౌర్జన్యాలు ఇతర చోట్లలో కూడా జరిగినట్లు పేర్కొనబడ్డాయి. వివరాలకు చూడండి ఇబ్నె-కసీ'ర్.

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

وَالسَّمَاءِ ذَاتِ الْبُرُوجِ ﴿١﴾

**1**. విస్తారమైన తారాగణం గల ఆకాశం సాక్షిగా![2]

---

1. 'హదీస్'ల ద్వారా దైవప్రవక్త ('స'అస) మరియు 'స'హాబా(ర'ది.'అన్హుమ్)లు, ఇక్కడ సజ్దా చేశారని తెలుస్తుంది.

2. చూడండి, 25:61.